## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 103

# ప్రార్ధనయే అతిముఖ్యమైన గమనిక

## (Prayer Is The Keynote)

యోబు 42:10, "మరియు యోబు తన స్నేహితుల నిమిత్తము ప్రార్ధన చేసినపుడు యెహోవా అతని క్షేమస్థితిని మరల అతనికి దయచేసెను. మరియు యోబునకు పూర్వము కలిగినదానికంటే రెండంతలు అధికముగా యెహోవా అతనికి దయచేసెను".

అయితే మీరు చూడండి, వారు ఈ విషయములను అడిగినపుడు, మరియు దీనికొరకు అడిగినపుడు, యేసు చెప్పినట్లుగా వారు అడుగుటలేదు. మనము దేవునిని ఒక ఆటవస్తువువలె, ఒక పనిచేసే కుర్రాడుని అడిగినట్లుగా, "ప్రభువా, నీవు దానిని నాకు చేయాలి! మరియు ఇది నాకు చేయాలి! మరియు నీవు వెళ్ళి నాకు ఆ పనిచేసిపెట్టు". ఆయన ఏమి చేయాలో ఆయనకు చెపుతాము, (2)

మన ప్రార్ధనలు ఒక ఆచారముగా మారియున్నవి, మనము రాత్రివేళ మోకరించి ఇలా అంటాము, "ప్రభువా, పలానా - పలానా వారిని దీవించు, పలానా ఫలానా వారిని దీవించు, మరియు ఇది చెయ్యి, మరియు ఇదంతయూ చేయుటకు యోహానుకు సహాయము చేయుము", మనకొరకు ఏమి చేయవలెనో, దేవునికే ఆజ్ఞాపించుటకు మనము ప్రయత్నము చేస్తాము.

యేసు అన్నాడు, "మీరు ప్రార్ధన చేయునపుడు, ఈ విధముగా ప్రార్ధన చేయండి, "పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము స్తుతించబడునుగాక. నీ రాజ్యము వచ్చును గాక. నీ చిత్తము పరలోకమునందు నెరవేరునట్లు, భూమియందు నెరవేరును గాక". (మత్తయి 6:9-13), ఎవరు, దానిని ఎవరు చేస్తున్నారు కనుగొనండి? మనము ఎల్లప్పుడు. దేవునిని మనకొరకు పనిచేయు పరుగులు తీయు కుర్రవాడిగా (పనిమనిషి, తె॥తే॥ దారుడు), లేక మనకు ఏదో చేసిపెట్టాలని కోరతాము. కాని, "నీ చిత్తము జరుగునుగాక" అని. మనము ఇష్టపూర్వకముగా చెప్పినపుడు, మనలను మనము ఆయనకు అప్పగించుకొన్నప్పుడు, మన మార్గములను

ఆయనకు అప్పగిద్దాము. మనము ఏమైయున్నామో అదంతయూ, దానిని ఆయనకు అప్పగిద్దాము. అప్పుడే దేవుడు కదులుతాడు, నీమీద ఆయన పనిచేయుటకు నీవు ఇష్టపడినపుడు, నీవు ఆయన మీద పనిచేయుటకాదు. ఆయననే నీకు చెప్పనివ్వు. నీవు ఆయనకు చెప్పుటకాదు". (1)

ఇప్పుడు, ప్రార్ధన ఏమిచేస్తుందో చూడండి? ప్రార్ధన దేవునిని ఖచ్చితముగా మనిషి మొద్దకు క్రిందికి తెచ్చుటలేదు. అది మనిషినే పైకి దేవుని యొద్దకు తీసుకొని వెళ్ళుచున్నది. చూడండి? నీవు ప్రార్ధించుచుండగా, నీవు భూసంబంధమైన వస్తువుల దృష్టిని కోల్పోతావు, నీవు సురువుగా బయటకు ఎక్కడకో వెళ్ళుటకు ప్రభావితమవు తావు, దూరముగా, ఇంకా ముందుకు, మరియు ఇంకా ముందుకు, చివరకు ఆయన సన్నిధిలోనికి వెళ్ళిపోవువరకు మారిపోతావు. మరియు అప్పుడు ఒక విశ్వాసమును నీవు దేవుని ముందు ఉంచుతావు, "ఇప్పుడు, ఇక్కడ, దేవుడు, అది ఇక్కడ యున్నది", అని అంటావు. మరియు ఈ వ్యాధి విషయములో నేను బాగు కాబోవుచున్నాను, లేక, "ఈ కారణమునుబట్టి నాకు ఈ కార్యమును చేయండి, ఏలయనగా, ఈ కాన్సర్ వ్యాధి నుండి నీవు నన్ను స్వస్థపర్చవలెనని నేను కోరుచున్నాను, లేక ఈ క్షయవ్యాధి, లేక ఈ రక్తహీనతజట్టు", లేక అది ఏమైనప్పటికీ. "నేను నీ ముందు యదార్ధముగా నడుస్తాను. నేను చేయగలిగిన సమస్తమును నీ కొరకు చేస్తాను. తె॥తె॥దారుడు. నేను వెళ్ళే ప్రతిస్థలములో నేను ఈ సాక్ష్యమును ఇస్తాను, ప్రభువా, "దానిని చేయుటకు నేను సంతోషిస్తాను. నా జీవితమును నా కొరకు కాదు, ఇతరులు నిన్ను చూచుటకు సహాయపడులాగున, నా జీవితమును నీ మహిమ కొరకు వాడతాను". (3)

ఇప్పుడు, ఒక శోధన పైకి వచ్చినపుడు అది నేను ఊహించగలను... ఒక శోధన వచ్చినపుడు తన ఆశ్రయము కొరకు ఒక దేవునిబిడ్డ చేయవలసిన కార్యము అదియే. ఎన్నడైనా మానవాళిహస్తములలో ఉంచబడిన ఒక అతిగొప్ప ఆయుధము; ప్రార్ధనయే, అది ప్రతిదానిని సహితము మార్చివేస్తుంది. ఒకసారి అది దేవునియొక్క మనస్సును సహితము మార్చియున్నది. దేవుడు తన ప్రవక్తతో నీవు వెళ్ళి రాజు చనిపోవబోవు చున్నాడని చెప్పమని తన ప్రవక్తతో చెప్పాడు. మరియు రాజు తన

ముఖమును గోడతట్టు త్రిప్పి ఇలా అన్నాడు, "ప్రభువా, నన్ను కనికరించుమని నిన్ను బ్రతిమలాడుకొనుచున్నాను. నేను నీ ముందు పరిపూర్ణమైన హృదయముతో నీతో నడిచియున్నాను. నాకు ఇంకా 15 సంవత్సరముల ఎక్కువ ఆయుష్షు కావాలి", మరియు దేవుడు అతని జీవితమును 15 సంవత్సరములు దీర్ఘముగా కాచియున్నాడు. (2 రాజులు 20:1-7) ప్రార్థన పరిస్థితులను మార్చివేస్తుంది. (4)

ప్రార్థన ఒక బహుశ అను ఒక ఊహకాదు. ప్రార్థన యదార్థమైనది. ప్రార్థన దేవునితో మాట్లాడుటయైయున్నది. ప్రార్థన అనగా నీ కన్నులు మూసుకొని మోకరించి, నీవు పనిచేయుచున్న నీ పనినిగూర్చి ఆలోచనచేయుటకాదు, "ప్రభువా, నాకు మరియు యోహానుకు ఎ సహాయము చేయుము మరియు శ్రీమతి జోన్స్ను స్వస్థపర్చును ఇంకా అది చేయుము", అనుట కాదు. అది ప్రార్థనకాదు. అది కొన్ని మాటలను పదేపదే చెప్పుటయై యున్నది. కాని ప్రార్థన అనగా నీవు ఒక వాతావరణములోనికి వచ్చుచున్నావు, అక్కడ నీవు దేవునియొక్క సముఖములో యున్నావని మరియు నీవు అతిలోతైన యదార్థతలోనికి వచ్చుచున్నావని నీవు గ్రహిస్తావు. మొదటగా నీవు చిన్న ఆరాధన చేస్తావు. "ఓ, యెహోవా, నేను నిన్ను ఎలా ఆరాధిస్తానో". మీరు చూడండి? మరియు ఆరాధన ప్రార్థన తరువాత, అప్పుడు యదార్థ హృదయముతో దేవునిని అడుగుటకు ప్రారంభిస్తావు.

"మీరు నాయందు నిలిచియున్నట్లైతే", ఈ తెరల వెనుకనుండి మరలా లోకములోనికి. వెళ్ళిపోయి, మళ్ళీతిరిగి ఈ తెరల క్రిందికి లోనికి ఈ రాత్రికి ఆలయములోనికి వచ్చుటకాదు. "మీరు నాయందు నిలిచియున్నట్లైతే, నా మాటలు మీయందు నిలిచియున్నట్లైతే...." (యోహాను 15:7), మరొకమాటలో, అహరోను యొక్క కర్ర షకీనా మహిమలోనుండి, మన్నాగల బంగారుపాత్ర ద్వారా పైకి లాగినపుడు, మరలా నీవు అక్కడ దానిని ఏ సమయము "లోనైనా తినవచ్చును... మరియు నీ ఆత్మ లోపరచబడుచూ, ఆయనలో నిలిచియుండి, 'పుష్పము వలె వికసించు చున్నది. "మీరు నాయందును, నా మాటలు మీ యందును నిలిచి యుండిన యెడల మీకు ఏది ఇష్టమో అడుగుడి, అప్పుడది మీకు అనుగ్రహించ బడును". (5)

మనకు నిజముగా అవసరమైయున్నది ఏమిటో తెలుసా? కొన్నిసార్లు, మన కోర్కెల కొరకు మనము ప్రార్థన చేస్తాము, మరియు కొన్నిసార్లు మనయొక్క కోర్కెలు మనయొక్క అవసరతకాదు. మనకు ఏమి అవసరమైయున్నదో మనము తప్పక గ్రహించాలి, దానిని మనము అర్థము చేసికొనలేక పోవుచున్నాము; మనము అర్థము చేసుకొన్నామని మనము అనుకొంటాము. అయితే దేవుడు మన అక్కరలను తీరుస్తానని వాగ్దానము చేసియున్నాడు, 'ఆయన దానిని చేయదని కాదు (మత్తయి 6:25-34), (6)

ఒక మనిషి అన్నాడు, "అయ్యా, నేను ప్రార్థన చెయ్యలేను". అతడన్నాడు, "నేను ఎన్నడూ ప్రార్థన చేసియుండలేదు. అయితే నాకు ప్రార్థనచేయు ఒక తండ్రి మరియు తల్లి యున్నారు. వారు పరలోకమునకు వెళ్ళిపోయినారు", మరియు అన్నాడు, "నా తల్లి, నేను ఒక చిన్న బాలురుగా యుండగానే చనిపోయినది, అయితే నాకు గుర్తుయున్నది, అతిచిన్న బాలుడుగా యున్నప్పుడు, నేను ఎలా ప్రార్థన చేయాలో ఆమె నాకు నేర్పలేదు, మరియు నేను దయలేని ఒకమనిషి చేతులలో ఉంచబడి యున్నాను మరియు అతడు నన్ను కొట్టి హింసించేవాడు. మరియు నేను అనుకొన్నాను, నేను నా అ,ఆ లు నేర్చుకొన్న తరువాత, నేను ఆ మాటలన్నియూ తీసుకొని మరియు ఆ అచ్చులన్నిటిని తీసుకొని, బహుశ వాటిని ఆయన ఏకముగా కలిపి, నా భావము ఏమిటో గ్రహిస్తాడు".

అది ప్రార్థన యొక్క యదార్థత, నిశ్చయముగా, ఆయన వాటిని ఏకముగా ఉంచగలడు. మనము పెదవులతో ఎంత ప్రార్థన చేయుచున్నామన్నది కాదు; అది మన హృదయము వెనుకగల ఉద్దేశ్యమునే దేవుడు వింటాడు. కొన్నిసార్లు ఆయన మన పెదవుల మాటలు వినదు; ఆయన మన ఉద్ధేశ్యమును వింటాడు, మన హృదయము యొక్క ఆశయమును వింటారు. (7)

మనము తప్పక క్రీస్తుతో ఎంతప్రేమను కలిగి యుండవలెననగా, చివరకు మనము ఆయనను ఏదైనా అడిగినపుడు, ఆయన మనకు దానిని ఇవ్వనపుడు, అది మనలను ఒక రవ్వంతయూ కదిలించలేదు. చూడండి? ఎందుచేత? మరియు నీవు దానిని చేయు ఒకే మార్గమేమనగా, ఆయన యొక్క దైవ స్వభావములోనికి

మారుటయే, అప్పుడు ఆయన దానిని నీకు ఎందుకు ఇవ్వలేదో నీవు గ్రహిస్తావు (2 పేతురు 1:3–11). (8) మరియు నీవు నీయొక్క భర్తనుగాని లేక భార్యను గాని ఎన్నుకొని, వివాహమాడ బోవుచున్నప్పుడు, మనము ఏమిచేయబోవుచున్నామో మనము అధ్యయనము చేస్తాము, మనము దానిని మరలా అధ్యయనము చేసిన్నట్లైతే! ఒక మనిషి తప్పక ప్రార్ధనలో పెనుగులాడవలెను, కారణము అలా అతడు చేయనియెడల అది అతని యొక్క సంపూర్ణమైన జీవితమును నాశనము చేస్తుంది. తె॥త॥దారుడు. గుర్తుంచుకో, నీ ప్రమాణము ఏమనగా, "మరణము మనలను వేరుచేయువరకు" మరియు అతడు తప్పు ఎన్నికచేయుట ద్వారా అతడు తన జీవితమును పాడుచేసుకొంటాడు. కాని అతడు దానిని ఎరిగియుండియు, అతడు తప్పు ఎన్నికను చేసి మరియు అతనికి భార్యగా యుండుటకు సరిపోని స్త్రీని అతడు వివాహము చేసికొన్నట్లైతే, మరియు అతడు దానిని ఎలాగైనా చేసినట్లైతే, అప్పుడు అది అతనియొక్క పొరపాటుయై యున్నది. అలాగునే ఒక అతడు నీయొక్క భర్తగా యుండుటకు సరిపోదని ఎరిగియు, అతనిని ఆమె వివాహము చేసికొన్నట్లైతే, ఏది సరియో లేక ఏది సరికాదో నీవు ఎరిగిన తరువాత, అప్పుడు అది ఆమె యొక్క సొంత పొరపాటుయై యున్నది. కాబట్టి, నీవు క్షుణ్ణముగా ప్రార్థన చేయువరకు నీవు దానిని తప్పక చేయకూడదు.

ఒక సంఘమును ఎన్నుకొనుటలో కూడా అదే వర్తిస్తుంది. ఇప్పుడు, నీవు సహవాసము చేయబోవు సంఘమును గూర్చి కూడా నీవు బాగుగా ప్రార్ధన చేయవలసి యున్నది. గుర్తుంచుకో, సంఘములు ఒక ఆత్మను కలిగియుంటాయి.

ఇప్పుడు, క్లిష్టముగా నేను ఉండగోరుటలేదు. కాని నేను ఒక ముసలివాదనని నేను గ్రహిస్తాను. మరియు నేను ఈ స్థలమును విడువవలసియున్నది, ఈ దినములలో ఒక దినమున, నేను ఈ రాత్రి ఏమి చెప్పుచున్నానో లేక ఏ సందర్భములో ఏమి చెప్పుచున్నానో, నేను తీర్పుదినమున, తప్పక జవాబు ఇయ్యవలసి యున్నది. మరియు అందుచేత నేను, తప్పక నేను నిజముగా ఒప్పించబడినరీతిగా బహుఖచ్చితముగా నేను దానిపట్ల యుండవలెను.

కాని, నీవు ఒక సంఘములోనికి వెళ్ళినపుడు, మరియు ఆ సంఘము యొక్క ప్రవర్తనను గమనించినపుడు, మీరు ఒక్కక్షణము సంఘకాపరిని గమనించండి,

మరియు సాధారణముగా సంఘకాపరి ప్రవర్తించినట్టే సంఘము కూడా ప్రవర్తిస్తుంది. పరిశుద్ధాత్మ " కాకుండా మనము ఒకరియొక్క ఆత్మను ఒకరు పొందుతామేమోనని నేను ఆశ్చర్య పడుచున్నాను. ఒక సంఘకాపరి నిజముగా ఒక భిన్నమైన స్వభావముతో యుండుటను, మరియు అలాటి వ్యతిరేఖమైన ఆత్మతోనే అతడు ముందుకు కొనసాగుచున్న స్థానమునకు వచ్చుట మీరు చూసినపుడు, అప్పుడు సంఘము కూడా అదే వ్యతిరేకమైన స్వభావముతో యుండుటను మీరు కనుగొంటారు. నేను ఒక సంఘమునొద్దకు మిమ్ములను తీసుకొస్తాను, అక్కడ సంఘకాపరి, తన తలను ముందుకు మరియు వెనుకకు ఊపుచున్నప్పుడు, సంఘము " కూడా అలాగే ప్రవర్తించుటను మీరు చూస్తారు. ఒక సంఘకాపరిని మీరు తీసుకొన్నప్పుడు, అతడు ఏదైనను ఆత్రుతగా మింగివేయుచున్నప్పుడు, సాధారణముగా అప్పుడు సంఘమును అలాగుననే చేస్తుంది. కాబట్టి, నేను ఒక సంఘమును ఎన్నుకొనుచున్నప్పుడు, నేను నా కుటుంబమును కూడా అక్కడ యుంచుటకు ఎన్నుకొనుచున్నాను. ఎన్నుకొనుట. (9)

తప్పక దేవుని యొక్క మనస్సు మారాలని మనము ఎన్నడూ ప్రార్ధన చేయరాదు; తప్పక మన మనస్సే మారాలని మనము ప్రార్ధన చేయవలెను. దేవుని యొక్క మనస్సుకు 'మార్పు అవసరములేదు.

ఒకసారి, ఒక యవ్వనుడైనా కాథలిక్ కుర్రవాడు నాకు తెలుసు, అతడు ఒక ప్రార్ధనా " పుస్తకమును కలిగియుండెను, అతడు ప్రార్ధనలను వర్ణించుచున్నాడు. కారణము అతనియొక్క ఎ తల్లి బ్రతకాలని, మరియు ఆమె చనిపోయినది, అప్పుడు అతడు ఆ ప్రార్ధనా పుస్తకమును అగ్నిలో పడవేసెను. బాగుంది, చూడండి, నేను ప్రార్ధనా పుస్తకము కొరకు వెళ్ళను; కాని, ఎలాగో, చూడండి, నీవు తప్పు అభిప్రాయమును తీసుకొన్నావు. దేవుడు ఏమిచేయాలో అని చెప్పుటకు నీవు ప్రయత్నించుచున్నావు.

ప్రార్ధన తప్పక ఇలాయుండాలి, "ప్రభువా, నీ వాక్యమునకు సరిపోవునట్లు నన్ను మార్చుము", నీ మనస్సును నేను మార్చుటకాదు, "నీవు నా మనస్సును మార్చుము". నీ చిత్తమునకు నా మనస్సును మార్చుము. నీ చిత్తము ఈ గ్రంధములో

వ్రాయబడి యున్నది. మరియు, ప్రభువా, నా మనస్సు నీయొక్క మనసువలె మారువరకు నన్ను వెళ్ళనియ్యకుము. మరియు నామనస్సు నీయొక్క మనస్సువలె మారినపుడు, అప్పుడు నీవు వ్రాసిన ప్రతిమాటను నేను నమ్ముతాను. మరియు నీవు అక్కడ చెప్పియున్నావు, "నిన్ను ప్రేమించువారికి సమస్తము సమకూడి మేలుకొరకే జరుగుచున్నది. మరియు ప్రభువా, నేను నిన్ను ప్రేమించుచున్నాను. అది అంతయూ మేలుకొరకే జరుగుచున్నది". (రోమా 8:28-29). (10)

మరియు గుర్తుంచుకోండి, ఆ యొక్క గొప్ప తీర్పుదినమున, నా ప్రయాసలు వారిని లోనికి తెచ్చుటకు వెళ్ళియున్నట్లుగా, ఆ ఉజ్జీవము కొరకు మీ ప్రార్ధనలు కూడా అంతే ఎక్కువగా లెక్కించబడతాయి. క్రీస్తుయేసులో మనము సహపనివారమై యున్నాము. అది. నిజమేనా? మీయొక్క ప్రార్ధనలు.... గుర్తుంచుకోండి, డ్వైట్ మూడీ, అక్కడ అతడు మార్పుచెందినపుడు అతడు ఏమి చెప్పియున్నాడు? ఆ చిన్నపాత అంట్లు తోమి, బట్టలు ఉతికే స్త్రీ అతని కొరకు ప్రార్ధనచేయు చుండెను, ఎవరికి ఆ ఘనత దక్కినది? ఆ కడిగే స్త్రీకే. ఆమెయే మూడీని క్రీస్తుయొద్దకు నడిపించినది, జాన్స్మిత్, కాల్విన్, నాక్స్, అనేకమైన ఆ గొప్ప సంస్కర్తలు ప్రార్ధన ద్వారా వచ్చియుండిరి. (11)

బహుశ నీవు ఇక్కడ కూర్చొండియున్నావు. దానికి కారణము ఏమనగా, ఎందరో పిల్లలను పెంచుకొన్న ఒక వృద్ధ తల్లి యొక్క ప్రార్ధన మూలముగా. తె॥త॥ దారుడు. సూసన్న వెస్లీ వలె ఎంతో పిల్లలను పెంచిన తల్లివలె. ఆమె 17 మంది పిల్లలను కలిగియుండెను, అయినను ఒక దినములో ఆమె రెండు లేక మూడు గంటల సమయమును ప్రార్ధించి మరియు వారిని క్రీస్తునొద్దకు నడుపుటకు తీసుకొనెను. ఆ కారణమునుబట్టియే ఆమె ఒక చార్లెస్ ను మరియు ఒక జాన్ వెస్లీలను కలిగియుండెను, ఈ దినములలో మనము బటన్ నొక్కినట్లైతే, పాత్రలు కడిగి వేయబడతాయి; మరలా బటన్ నొక్కితే బట్టలు ఉతికివేయబడతాయి; మరియు ఇంకను మనకు దేనికీ సమయములేదు, చూడండి, ఎక్కడో ఏదో తప్పు యున్నది. ఇప్పుడు, ఓ, దయ్యము ఎలా ప్రజలను మళ్ళించుచున్నదో. (12) మీరు గమనించండి, దరిదాపుగా అందరు స్త్రీలు ఈరోజు బట్టలను ఉతికే మిషన్ ను కలిగియున్నారు.

మరియు విద్యుచ్ఛక్తితో పనిచేయు ఇస్త్రీపెట్టెలు కలిగియున్నారు; మరియు ఇంకనూ వారు ఎన్నడైనా కలిగి యున్నదానికంటె తక్కువ సమయమును ప్రార్ధనకు కలిగి యున్నారు. (13)

మన ప్రియమైన ప్రభుయేసు, స్వయముగా, ఈ లోకములోని ఒక గెత్సెమనె అను అతిగొప్ప యుద్ధభూమిలో యున్నాడు, ఆయన చింతాక్రాంతుడై, మొర్రపెట్టి యున్నాడు. (మత్తయి 26:36-16), ఆయన తప్పక లోకపాపములను తీసివేయుటయా, లేక తన ప్రియమైన శిష్యులతో ఈ భూమిమీద నిలిచి యుందుటయా, ఆయన ఏమి చేయగోరెను? అయితే ఆయన యొక్క దీనత్వమును గమనించండి, ఆయన తన్నుతాను తగ్గించుకొని యుండగా, “నా ఇష్టముకాదు, నీ యిష్టమే జరుగునుగాక”, వాక్యమునకు తన్నుతాను అప్పగించుకొనెను, పరలోక దేవుని యొక్క వాగ్దాన వాక్యమునకు (లూకా 18:14).

గమనించండి, అప్పుడు, ఆయన కొంచెము ముందుకు వెళ్ళియున్నాడు, మనలో ఎంతమంది మరి ఎక్కువగా తప్పక ముందుకు వెళ్ళవలసియున్నది? చూడండి? మరియు గమనించండి, ఇక్కడ లేఖనము చెప్పుచున్నది, లూకాలో, ఆయన చింతాక్రాంతుడుగా ప్రార్థించెను. సహోదరీ, సహోదరుడా, యేసే చింతాక్రాంతుడుగా ప్రార్థించవలసియుంటే, క్రీస్తు, పరలోకపు దేవుడు, శరీరధారియై నాడు, చింతాక్రాంతుడుగా ప్రార్థించవలసియుంటే, అప్పుడు మనము ఇంకెంత ఎక్కువగా ప్రార్థించాలి, కృపద్వారా రక్షించబడిన పాపులము, చింతాక్రాంతులుగా ప్రార్థిద్దాం! ఆ నిర్ణయము దేవుని యొక్క కుమారుని చింతలోనికి విసిరివేసినట్లైతే, నీకు మరియు నాకు అది ఏమి చేస్తుంది? సాహసముతో మనము తప్పక ప్రార్ధన చేయాలి. (14)

ఇప్పుడు, ఏలీయా ఒక దూతకాదు, అతడు ఒక మనిషియై యున్నాడు. మరియు అతడు అతనియొక్క ఎత్తులు మరియు పల్లములను కలిగియుండెను. మనవలెనె అతడును అతని ఇబ్బందులను కలిగియున్నాడు. మరియు అతడు తన ఉద్రేకములను కలిగియుండెను. అతడు మనవంటి ఉద్రేకములను కలిగియుండెనని బైబిలు చెప్పియున్నది మనము యున్నట్లుగానే అతడును ఉద్రేకములకు లోనై

యుండెను. అతడును సరిగ్గా నీవలె లేక లి నావలె ఏదైనా పొరపాటు చేయుటకు తగినవాడుగా యున్నాడు.

అయితే వర్షము పడకూడదని అతడు ఆసక్తిగా ప్రార్ధన చేసినపుడు (యాకోబు 5:17-19), అది మూడున్నర సంవత్సరముల వరకు వర్షముపడలేదు. దానిని గూర్చి ఆలోచించండి. దేవుడు ఒక మర్త్యునియొక్క ప్రార్ధనను వినియున్నాడు. మరియు నేను ( దీనిని ఎంతో యదార్ధమైన గౌరవముగా చెప్పుచున్నాను. భూమిమీద ప్రార్ధన తప్ప మరొక శక్తిలేదు; భూమిమీద అక్కడ ప్రార్ధనవంటిది ఏదియులేదు, అది ఏదైనప్పటికి లెక్కనాడు, అది ఏవిధమైన వరమైనప్పటికి లెక్కడాడు. అక్కడ ప్రపంచములో ప్రార్ధనకంటె ముందుగా వెళ్ళునది ఏదియులేదు. ప్రార్ధనయే కార్యమును చేస్తుంది. (15)

మనము ప్రార్ధించినపుడు, మన ప్రార్ధనతో హాజరుపరుచుటకు మనము తప్పక ఆనవాలును కలిగియుండవలెను. నీవు ఇలా అంటే, "నేను ప్రార్ధించాను, ప్రభువా, కాని నిజముగా నేను ప్రార్ధన చేయలేదు..." మంచిది, నీవు ప్రార్ధించలేదు. నీవు ఆగిపోయినట్లుగా యున్నావు. చూడండి..... ముందుకు వెళ్ళుము. మొదటగా, అనవాలును పొందుము (ఎఫెసీ 1:13-14), ఏలయనగా ఆయన గుర్తుంచునది ఆనవాలే.

మనము ప్రార్ధనచేయునపుడు, మనము తప్పక ఆనవాలును హాజరుపర్చ వలెను, "ప్రభువా, నేను సంపూర్ణముగా, లోబడియున్నాను (అ॥కా॥ 5:32). నేను నా పాపములను బట్టి పశ్చాత్తాపపడ్డాను, నీవు నన్ను క్షమించియున్నావని నేను భావించుచున్నాను. నేను యేసు క్రీస్తు నామములోనికి బాప్తిస్మము పొందియున్నాను (అ॥కా॥ 2:36-41). పరిశుద్ధాత్ముడు నా మీద యున్నాడు. ఇప్పుడు నీయొక్క మహిమార్ధమై కొన్ని నిర్ణీతమైన కార్యములు నాకు అవసరమైయున్నవి. ప్రభువా, దానికొరకు అడగండి. ఇప్పుడు అది నాదై యున్నది". (16)

ఇప్పుడు, అదే మనము చేయవలసియున్నది. కొన్నిసార్లు మనము ఎక్కడో ఉద్రేకముతో బద్దలవుతాము, మరియు మనము దేవునిగూర్చి యోచించము, దాని విషయమై ప్రార్ధన చేసి దానిని చేయవచ్చునా లేదా అని ప్రభువును అడగము,

మరియు మనయొక్క దీవెనలు సరఫరా నిలిచిపోవుటను మనము గమనిస్తాము. అప్పుడు కొన్నిసార్లు మనము ఆశ్చర్యపోతాము, "మంచిది, ఎందుకు నేను ఏమాత్రము దీవెనలు పొందలేకపోవుచున్నాను". నీవు గమనించలేదు, నీవు నీయొక్క ప్రార్థనా జీవితములో పడిపోయావవు. నీవు అంటావు. "మంచిది, నేను ఒక క్రైస్తవుడను" మంచిది, అది నీవు ఎక్కువ ప్రార్థనచేయవలసిన గురుతుయై యున్నది. ఎన్నడైనా ఇదివరకుకంటె. ప్రతిరోజు బైబిలును చదువుము! ప్రతిరోజు ప్రార్థన చేయుము. దేని గూర్చియైనా మొదటగా దేవునిని సంప్రదించకుండా, తొందరపాటుగా, వేగిరముగా ఏ నిర్ణయములు తీసుకోవద్దు. ఆయనను అడుగుము, "తండ్రీ, నేను దీనిని చేయవచ్చునా?" ఆయనను అడుగుము. "దీనిని చేయుట నీ చిత్తమేనా?" అప్పుడు పరిశుద్ధాత్ముడు ఏమి మాట్లాడతాడో చూడుము. ఆయన నీకు ఒక దర్శనమును ఇవ్వకపోవచ్చు. అయితే ఏదోమార్గములో ఆయన నీతో మాట్లాడుతాడు, నీవు తెలుసుకొనునట్లు, నీవు యదార్థముగాయుండి ఆయనను అడిగినట్లైతే. (17)

మరియు మార్తల గృహమునుండి యేసు వెళ్ళిపోయినపుడు రోగము మరియు దుఃఖములోనికి వచ్చియున్నది. యేసు నీ గృహవునుండి వెళ్ళిపోయినపుడు రోగము, చింత లోనికి వస్తుంది. అవునండి. గమనించండి. నీ గృహమునుండి యేసును త్రోసివేసిన కుటుంబ ప్రార్థనను విడిచిపెట్టినట్లైతే, బైబిలు పరసములను విడిచి పెట్టినదైతే, ఇబ్బందిలోనికి వచ్చుటకు ఎదురుచూడుము. అది సత్యము. అప్పుడే అది తిన్నగా దాని మార్గములో యున్నది. (18)

నేను మీకు దెవతాను, లోకము నీలోనికి ప్రాకనియ్యవద్దు, సోదరులారా, మీ సంఘములోనికి లోకమును రానియ్యవద్దు. అది బయటకు పోవుటకు ప్రార్థన చేయండి, దేవుడు లోనికివచ్చి దానిని పట్టుకొనునట్టు ఉపవాసముండి ప్రార్థన చేయండి. అది నిజము, పరిశుద్ధులు మధ్య సంతోషమును ఉంచండి (నెహెమ్యా 2:10). ప్రార్థన చేయునట్లు వారిని పైకి యుంచండి. మరియు ప్రతిచిన్న స్థలమును కావలి కాయండి. నోవహు తనయొక్క ఓడలో ఏదైనా రంధ్రముద్వారా కారిపోవుటను చూసినట్లైతే, ఎందుకు, అతడు దానిలో కొంత కీలునుపెట్టియున్నాడు. అది దానికి రంధ్రము కారకుండా శ్రేష్ఠమైన కార్యమై యున్నది. కారుటను ఆపివేయుట అదియే,

లోకమును బయటకునెట్టుట, అదియే రంధ్రములను ఆపుట, నేను ఎరిగిన శ్రేష్టమైన కార్యము అదియే. దానిని చేయుటకు ఒక మార్గమున్నది: అది ప్రార్ధనయై యున్నది. ప్రార్ధన కారుటను ఆపివేస్తుంది. ప్రార్ధన పరిస్థితులను మార్చి వేస్తుంది. (19)

అదే విశ్వాసికి ప్రార్ధన చేయుటమైయున్నది, అదే నీలోని లోకమును బయటకు యుంచుతుంది, అదే నీవు నీయొక్క మోకాళ్ళపై నిలబడి, "ప్రభువైన యేసు", అని చెప్పినపుడు. అప్పుడు రక్తము లోనికివచ్చి, దయ్యము నిన్ను పట్టుకొనకుండా, అది నిన్ను అంతా పైకి ముద్రిస్తుంది. చూడండి? అది సత్యము. చూడండి? కాబట్టి అప్పుడు, ఓ, అనేకసార్లు ప్రజలు నీ చుట్టూవచ్చి ఇలా అంటారు, "అది విషాదముగా యున్నది", అయితే అది ఏ బేధమును చేయదు; అది నిన్ను క్షేమముగా యుంచుతుంది. చూదండి? అదే ముఖ్యమైన విషయము. క్షేమముగా యుంచుట. నీవు పాతకాలపు వాడివి అని వారంటారు, అయితే అది లెక్కకాదు. అది నిన్ను క్షేమముగా యుంచుతుంది. (20)

మీరు చూడండి, నీవు ఎవరికైనా ప్రార్ధనచేయుటకు వెళ్ళినపుడు, ఏదో సంభవించుట జరుగుతుంది, అక్కడే మనము తప్పిపోతాము, స్నేహితులారా, ప్రార్ధనయే ప్రాముఖ్యమైన గమనికమైయున్నది. "అడుగుడి, మీకు ఇవ్వబడును. మీరు అడుగకపోయినందున మీరు పొందలేదు (యాకోబు 4:2-3). మీరు నమ్మనందున మీరు అడిగియుండలేదు, మరియు మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి (యోహాను 16:23-24)". అప్పుడు దానిని పట్టుకొనియుండండి. దానిని విడిచిపెట్టవద్దు, అది బైబిలులో ఒక వాగ్దానమై యున్నట్లైతే, మరియు దేవుడు దానిని నీకు ఇవ్వుకోవుచున్నాడని నీకు బయలుపర్చబడినట్లైతే, దానిని పట్టుకొని యుండుము. (21)

మీకు తెలుసా, కొన్నిసార్లు ప్రజలు ప్రార్ధనచేసినపుడు, వారు అలసిపోతారు. వారు అలసిపోరా? ఓ, ఎంతో అలసిపోండి. బ్రెసహాం సోదరుడా, కొన్నిసార్లు నేను ఎంతగా అలసిపోతాననగా, చివరకు నేను దీర్ఘసమయము ప్రార్ధనలోనికి వెళ్ళినపుడు, నేను దరిదాపుగా స్పృహతప్పిపోతాను, సొమ్మసిల్లిపొండి, ఏమియు తినకుండా యుండండి, కొన్నిదినములపాటు, ప్రార్ధించండి మరియు ప్రార్ధించండి

మరియు ప్రార్ధించండి, మరియు బోధించండి. నేను దరిదాపుగా స్పృహ తప్పిపోవు స్థితిలోనికి వెళ్ళిపోతాను. మరియు కొన్నిసార్లు ప్రజలు ఆ స్థితిలోనికి వెళతారు. అది నీవు వదిలివేసే సమయముకాదు. ముందుకు కొనసాగుము. దేవుడు జవాబిస్తాడు. అవునండి. పట్టుకొని ముందుకు కొనసాగుము. అవునండి. (20) ఇప్పుడు, దేవుడు మీ యొక్క ప్రార్ధనను వినవలెనని మీరు కోరియున్నట్లైతే, నీ ఇంటికి ఒక దూతను పంపిస్తాడు; యదార్ధముగా జీవించండి, యదార్ధమైన దానిని చేయండి, ప్రతి ఒక్కరిని యదార్ధముగా పరామర్శించండి, దేవుని ముందు యదార్ధముగా యుండండి, అప్పుడు దేవుడు దీనిని నీకు అనుగ్రహిస్తాడు. (22) ప్రార్ధన మరణమును జీవముగా మార్చివేస్తుంది. ప్రార్ధన వ్యాధిని ఆరోగ్యముగా మార్చివేస్తుంది, ప్రార్ధన పాపులను తిరిగి పరిశుద్ధులుగా మార్చివేస్తుంది. అది ప్రార్ధనయై యున్నది.

నీవు అధికముగా నవ్వవచ్చు. నీవు అధికముగా కేకలు వేయవచ్చు, నీవు అధికముగా తినవచ్చు. కాని నీవు ఎన్నడూ అధికముగా ప్రార్ధనచేయలేవు. బైబిలు చెప్పియున్నది, "కావున ప్రతిస్థలమందున పురుషులు చేతులెత్తి ప్రార్ధన చేయవలెనని కోరుచున్నాను". (1 తిమోతి 2:9). కాబట్టి నీవు ఎన్నడూ అధికముగా ప్రార్ధన చేయలేవు. (23)

ప్రార్ధన ఏ బేధము చేస్తుంది? ప్రార్ధన పరిస్థితులను (తె॥త॥ దారుడు) కార్యములను మార్చివేస్తుంది. ప్రార్ధన హిజ్కియాను మరణమునుండి జీవములోనికి మార్చినది. ప్రార్ధన విలియం బ్రెన్‌హామ్‌ను మరణమునుండి జీవములోనికి మార్చినది. ఇక్కడ ప్రార్ధన ప్రతి పాపిని మరణమునుండి జీవములోనికి మార్చి వేస్తుంది. నిశ్చయముగా, దానిని చేస్తుంది. దానిని చేయునది ప్రార్ధనయే. (24)

యేసు భౌతికముగా మానవుడైయుండి ఆయన అలసిపోయాడు, వ్యధ చెందాడు. అక్కడ పండుకొని అలసిపోయియున్నాడు; ప్రభావము ఆయనలో నుండి వెడలి పోయినది. మరియు దేవుడుగా ఆయన దానిని మాత్రమే చేయగలడు... ఇప్పుడు నీవంటావు, "ఎలా ఆయన దేవుడు మరియు మనిషిగా యుండగలడు?" చూడండి, అక్కడే మర్మమున్నది. చూడండి, దేహములో ఆయన మానవుడై యున్నాడు. ఆత్మలో ఆయన దేవుడై యున్నాడు.

ఒకరు నన్ను అడిగారు, ఇలా అన్నారు, “అలాగైతే ఆయన గెత్సమనే తోటలో ఎవరికి ప్రార్థన చేశాడు? “నేనన్నాను”. నేను నీకు జవాబు చెపుతాను, నీవు దీనికి జవాబు చెప్పినపుడు: పరిశుద్ధాత్మను నీవు కలిగియున్నావని నమ్ముచున్నావా? “అవును” నేనన్నాను, “నీవు ఎవరికి ప్రార్థన చేయుచున్నావు? నీవు ఆయనకు ప్రార్థన చేయుచున్నప్పుడు. ఎక్కడున్నాడు? నీవు ఆయనను కలిగియున్నానని చెప్పుచున్నావు, ఇంకనూ నీవు ఆయనకు ప్రార్థన చేయుచున్నావు”. చూడండి? ప్రజలు కేవలము ఒక చిన్న ఆలోచనను కలిగియుంటారు మరియు దానితో పరుగులు తీస్తారు. మీరు చూడండి, ఆవిధముగానే అది వెళుతుంది. (25)

ఇప్పుడు, ఆయన ఇక్కడ చెప్పాడు, “పరలోకములో యుండు మనుష్య కుమారుడే తప్ప, ఏ మనిషియు పరలోకమునుండి దిగిరాలేదు” (యోహాను 3:13)

ఒక స్త్రీ నన్ను ఒకసారి ఒక ప్రశ్న అడిగింది. “యేసు ఎవరికి ప్రార్థనచేశాడు. గెత్సెమనే తోటలో?”

నేనన్నాను. “ఆయన చెప్పినపుడు ఆయన ఎవరిని గూర్చి మాటలాడు చున్నాడు”. పరలోకములో నుండి దిగివచ్చిన, పరలోకములో పరలోకమును ఎక్కిపోలేదు. ఎవరు? (26) యుండు మనుష్యకుమారుడే తప్ప ఎవ్వరును షద్రకు, మెషెక్, అబెద్నగోలు అగ్నిగుండములోనికి నడిచివెళ్ళినపుడు, ఒక పరీక్ష క్రింద, శోధన క్రిద, వారు అంతము వరకు నమ్మకముగా పట్టుకొనియున్నారు. (దానియేలు 3:19-30), అయితే దేవుడు ఒక్క క్షణములో అక్కడయుండి యున్నాడు, మరియు వారిని ఆయన విమోచించియున్నాడు. వారు బాగుగా ప్రార్థించియున్నారని వారికి తెలుసు, వారు పాపములను ఒప్పుకొనియున్నారు. కావలసిన ప్రతి అర్హతను వారు కలిగియున్నారని వారు ఎరిగియుండిరి, మరియు ఇంకనూ ఆయన నిశ్శబ్దముగా యున్నట్లు కనబడినది. ఆయన మౌనముగా యుండేది నిన్ను పరీక్షించాటానికి, నీవు నిజముగా ఏమైయున్నావో చూచుటకు, నీలోపల ఏమియున్నదో చూచుటకు ఆయన మౌనముగా యుంటాడు. చూడు, నీవు నీ యొక్క హృదయము నుండి

నిజముగా దానిని కోరినట్లైతే నీవు నీయొక్క పెదవులతో ఏమి చెప్పుచున్నావో. అది లోనికి లోతుగా వెళ్ళనిమ్ము, మనము పెదవులతో చెప్పగలము, కాని మన హృదయము దానిని చెప్పుచున్నదా? (27)

ప్రియమైన దేవా, అది పూర్తిగా విడిపించబడువరకు నీవు కార్యములను తీసుకొనవు.. దానిమీద కళంకము యుండగా నీవు ఆ అర్పణను స్వీకరించవు. ఆ వ్యక్తి యొక్క జీవితములో ఆ వెనుక పాపము యున్నంతవరకు నీవు ఆ వ్యక్తి యొక్క ప్రార్ధనను నీవు ఎన్నడూ స్వీకరించవు. (యోహాను 9:31; యాకోబు 5:15-16), ప్రభువా, నీవు దానిని అలాగుచేయలేవు. గతించిన యుగములలో నీవు దానిని చేయలేదు, మరియు ఈ దినమున నీవు దానిని చేయలేవు. అయితే ఆ అర్పణ కళంకములేనిదిగా యుండాలి. మరియు, ప్రభువైనదేవా, మమ్ములను మేము, ఒక బలి అర్పణ జీవితముగా నీ యొక్క బలిపీఠముపై యుంచుకొనుచుండగా, ఓ దేవా, మానుండి సమస్తమైన పాపపు కళంకమును తీసివేయుము. నేను సంపూర్ణముగా ఈ సంఘముతో పాటు, నా ఆత్మను, నా శరీరమును నా బలమును నా ప్రయాసలను నీయొక్క బలిపీఠముపై యుంచుచున్నాను. నీయొక్క రక్తము ద్వారా మమ్ములను కడుగుము, మేము చేసిన ప్రతిపాపమును క్షమించుము. మరియు ఆ గొప్ప పరిశుద్ధాత్మ ఎంతో సమృద్ధిగా మాలో నిలిచియుండునుగాక, మరియు ఆయన యొక్క సన్నిధి సూతో వెళ్ళునుగాక, అది మాకై మేము ఆయన మమ్ములను క్షమించి యున్నాడని తెలుసుకొందుముగాక. మరియు ఇంకా మా ప్రార్ధన యేమనగా, "మేము మా పట్ల తప్పుచేసిన వారిని క్షమించునట్లుగా, మా తప్పును క్షమించుము (మత్తయి 6:12). (ప్రభువా, దానిని దయచేయుము. (28)

Reference:
[1] "The World Is Again Falling Apart", (63-1127), par. 77-79.
[2] "Pardon" (63-1028). par. 89.
[3] "Thou Knowest All Things" (52-0716), par. E-17
[4] "Andh Thy Seed Shall Poses The Gate Of His Enemies" (61-0212), par. E-30.
[5] "The Supernatural" (56-0129), par. E-34
[6] "The Falling Apart of the world", (62-1216), par. 130.
[7] "The Impresonation of Christianity". (57-0120M), par. 16-17
[8] "The Stature of a Perfect Man" (62-1014M), par. 45-46.
[9] "The Choosing of a Bride", (65-0429E). par. 51-54.
[10] "Christ Is Revealed In His Own Word" (65-0822M), par. 33-35.
[11] "Speak To The Rock" (53-0512), par. E-38.
[12] "Conference", (61-0410), par. E-65
[13] "The Unchangeable God Working in an Unexpectable Way" (62-0120). par. 35.
[14] "Desperations" (63-0901E), par, 126-127.
[15] "Get The People To Believe" (52-0717), par. E-5.
[16] "Token" (63-0901M), par. 347-349.
[17] "The Prophet Elisha" (54-0723), par. E-10.
[18] "Believest Thou This". (53-0906A), par. E-72
[19] "The Arrow of God's Deliverance Shot from a Bow" (56-0801), par. E-22.
[20] "Teaching On Moses" (56-0513), par. 196, 134.
[21] "Who Is Jesus" (64-06208), par. 100.
[22] "The Resurrection of Lazarus" (50-0813A), par. E-21.
[23] "Faith" (56-0427), par. E-5.
[24] "Thisting For Life" (57-0613), par. E-39.
[25] "Calling Jesus on the Scene" (63-0804E), par. 48-52.
[26] "Blasphemous Names" (62-1104M), par. 271-273.
[27] "Elijah And The Meal Offering" (60-0310), par. 57.
[28] "A Total Deliverance" (59-0712), par. 98.

Spiritual Building - Stone No. 49 (now 2014) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

తెలుగు అనువాదం

Daniel Kattupalli
(P.O) Kuntamukkala,
(Via) GKonduru,
Cell: 8919519207
Krishna Dist, A.P., Pin - 521 230.

Email. dkattupalli@gmail.com (First Print: August 2014, 1000 copias)